www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

బుధవారం, 15 నవంబర్ 2023 పేజీలు : 10







## బీఆర్ఎస్ గెలుపుకై

# తగ్గేదేలే..

- 100% అధిష్టానం చెప్పిన సూత్రంను ఫాలో అవుతూ అపర చాణిక్య పాత్రలో రవిచంద్ర
- ప్రత్యర్ధుల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ రాజకీయ చాణిక్యుడిగా రవిచంద్ర

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బీఆర్ఎస్ ఆది నుంచి చుక్కాని లేని నావలా ఉంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం లో తెలంగాణ ఆవిర్భావ తర్వాత ఒకసారి మాత్రమే బీఆర్ ఎస్ గెలిచింది. ఈ తరుణంలో ఈ సారి ఎన్నికల్లో ఎలాగైనా భద్రాద్రి జిల్లాలోని అన్నిస్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ అధిష్టానం అపర చాణక్య ఎంపీ రవిచంద్ర ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికల ఇంఛార్జి గా రంగంలోకి దింపింది. ఇంచార్జి బాధ్యతలు చేపట్టిన రవిచంద్ర కొత్తగూడెం నియోజకవర్గంలో మరో పీకే గా పేరు సంపాదించుకున్న రవిచంద్ర వచ్చి రాగానే ప్రధాన పార్టీలలోని కీలక నేతలను ఆకర్షించే పనిలో పడి సఫలమయ్యారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్షరం న్యూస్

2లో..

### బరిలో బలంగా ముగ్గురు...

## గట్టెక్కేదెవరు ??

- ప్రధాన పార్టీల అభ్యర్థుల భవిత..భవిష్యవాణి రాత..!
- మెజారిటీ ఓట్లు..కీలకం కానున్న నోట్లు...!
- ఇన్ఫార్మర్ల చెరలో పార్టీలు,రహస్యాల చేరవేతలు..!
- దింతో ఎమ్మెల్యే అభ్యర్థుల్లో గుండెల్లో గుబులు...

**మహబూబాబాద్/కేసముద్రం/అక్షరం న్యూస్:** మానుకోట నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలవడం కోసం ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్,కాంగ్రెస్,బిజెపి పార్టీల అభ్యర్థులు పోటీ పడుతున్నారు.అయితే నామినేషన్ల ఘట్టం ముగిసింది మరి గట్టెక్కేదెవరని మానుకోట నియోజకవర్గ ప్రజల మధ్య ప్రస్తుతం జరుగుతున్న చర్చ.2014,2018 మిగతా2 లో..

## "తాత వనమా గెలుపుకై

# కథం తొక్కిన మనవరాళ్లు"

- లక్ష్మీదేవిపల్లి మండలంలోని బంగారుచెలక గ్రామంలో వనమా గెలుపుకై ఇంటింటి ప్రచారం నిర్వహించిన మనవరాళ్లు
- ప్రచారంలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా డాక్టర్ .వనమా అలేఖ్య, హర్షిని, మనీషా





2లో..

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ అక్షరం న్యూస్:** గత 2018 ఎన్నికల్లో వనమా గెలుపుకు కీలక పాత్ర పోషించిన వనమా వెంకటేశ్వరరావు మనవరాళ్లు మళ్ళీ తాత బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా గెలుపుకు డాక్టర్ .వనమా అలేఖ్య, హర్షిని, మనీషాలు సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్ గా నిలుస్తున్నారు. వృత్తిలో బిజీగా ఉండే వనమా మనవరాళ్లు వనమా గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తూ గడపగడపకు వెళ్లి బీఆర్ఎస్ అభివృద్ధి పనులను వివరిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావుతోనే కొత్తగూడెం అభివృద్ధి సాధ్యమని ఈ సారి కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీ తో గెలిపించి కొత్తగూడెంను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరుతున్నారు.

**గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటయ్యాలని కోరుతున్న వనమా ఆలేఖ్య ,వనమా హర్షిని..**

కొత్తగూడెం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ కొత్తగూడెం నియోజకవర్గ లక్ష్మీదేవిపల్లి మండలంలోని బంగారుచెలక, పాత బంగారుచెలక, లక్ష్మీపురం గ్రామలలో వనమా అలేఖ్య ,వనమా హర్షిని ,మనిషాలు విస్తృత ప్రచారం నిర్వహించారు. బి.ఆర్.ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బత్తుల మధుచంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో వనమా అలేఖ్య మాట్లాడుతూ వనమా చేసిన అభివృద్ధి పనులు అందరూ కూడా గుర్తుంచుకొని మరలా వనమా వెంకటేశ్వరరావు ఆశీర్వదించాలని కోరారు. వనమా హర్షిని మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు తమ ఓటు వేసి సహకరించాలని కోరారు.

### కాంగ్రెస్ మాటాలు నమ్మితే

## మన బతుకులు ఆగమే

- కుందనపల్లి గ్రామాన్ని తిరిగి గ్రామపంచాయతీ ఏర్పాటు చేయుంచా
- గ్రామాన్ని తరలించాలని మీ కోసం మండుటెండలో 30 కి.మీ పాదయాత్ర చేశా
- ప్రతీ ఇంటికి సంక్షేమ అందిస్తుంది సీఎం కేసీఆర్
- కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి
- రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్




**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ అక్షరం న్యూస్:** కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం... మన బతుకులు అగం కావడానికి కారణం దుర్మర్గామైన 55 ఎళ్ల కాంగ్రెస్ పాలన... కాంగ్రెస్ పార్టీని నమ్మితే మన జీవితాలు నాశనం కావడం గ్యారెంటీ అని రామగుండం ఎమ్మెల్యే, బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. మంగవారం అంతర్గాం మండలం కుందనపల్లి గ్రామంలో ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే నాయకులు కౌశికహరి పాల్గొన్నారు. నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మిగతా2 లో..

# బీఆర్ఎస్ గెలుపుకై "తగ్గేదేలే"..

(మొదటి పేజీ తరువాయి)

**పార్టీ జిల్లా ఎన్నికల ఇంచార్జి గ రవిచంద్ర ను నియమించిన నాటి నుంచే అన్నీ శుభశకునాలే..**

ఎంపీ రవిచంద్రను కొత్తగూడెం ఎన్నికల ఇంచార్జి గా ఎంట్రీ చేయించి బీఆర్ఎస్ అధిష్టానం పెద్ద ట్విస్ట్ ఇచ్చింది. తాజా పరిణామాలతో ఆ పార్టీలో లుకలుకలు బయటపడుతున్న రవిచంద్ర మాత్రం అన్నింటినీ సమన్వయంతో ఆదిలోనే తుంచేసే ప్రయత్నాలు చేసి మంచి ఫలితాలు రాబట్టారు. కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా గెలుపు కు పూర్తి ఫోకస్ పెట్టిన రవిచంద్ర బీఆర్ ఎస్ శ్రేణులతో టచ్ లో ఉంటూనే ముఖ్యమంత్రి కేసీఆర్ సభను విజయవంతం చేసి అందరి చూపు ఆకర్షించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన అనంతరం ఇతర పార్టీ కీలక నేతలపై కన్నేసిన రవిచంద్ర సీపీఐ పార్టీ అసమ్మతి కౌన్సిలర్లను బీఆర్ ఎస్ భరోసా కల్పించారు. వారిని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వద్ద తీసుకెళ్లి బీఆర్ఎస్ పార్టీలో ఆహ్వానించారు. అక్కడితో ఆగకుండా ఎమ్మెల్యే వనమా తోడల్లుడు ఎడవల్లి మధ్య ఎంతో కాలం గా పచ్చ గడ్డి వేస్తే భగ్గు మనేల ఉన్న వైర్యాన్ని ఎన్నికల్లో తమకు అనుకూలంగా మలుచుకునేందుకు రవిచంద్ర ప్లాన్ వేసి ఇద్దరిని ఒక్కతాటి పైకి తేవడమే కాకుండా కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఉన్న ఎడవల్లి కృష్ణ ను ఆయనతో పాటు కాంగ్రెస్ క్యాడర్ ను బీఆర్ ఎస్ పార్టీలో చేర్పించి బీఆర్ఎస్ గెలుపు పక్కా అనే సంకేతాన్ని ప్రత్యర్థుల్లో కలిగేలా కార్యక్రమాలు చేస్తున్నారు.

ఆది నుంచీ కొత్తగూడెం లొనే మకాం వేసి ప్రత్యర్థుల కదలికల పై కన్నేసి సమయం చూసి దెబ్బ మీద దెబ్బ కోడుతున్నారు. అటు ఇల్లందు లో నాయకులను ఒక తాటి పైకి వచ్చేలా చేస్తూనే ఇటు కొత్తగూడెంలో వనమా గెలుపుకు పావులు కదుపుతున్నారు. ఎమ్మెల్యే వనమా గెలుపుకు అన్ని తానై అన్ని కార్యక్రమాలు పక్కా ప్లాన్ తో పూర్తి చేస్తున్నారు. ఇక ఎడవల్లి కృష్ణ బీఆర్ఎస్ లో చేరడంతో వనమా గెలుపు సునాయాసమే నని పలువురు రాజకీయ నాయకులు అంటున్నారు.

# "తాత వనమా గెలుపుకై కథం తొక్కిన మనవరాళ్లు"





(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో సీనియర్ బీఆర్ఎస్ నాయకులు బరపటి ప్రసాద్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు, కాసుల వెంకట్ ముత్యాల వీరభద్రం, ఆర్. ఎం. పి గాయత్రి, బట్టు మంజుల, అశోక్,అభి, బరపటి పట్టాభి, బరపటి శ్రీనివాసరావు, మన్నె నవీను,కృష్ణ, గంప శివ, కళ్యాణి, తేజమ్మ, భారతి, శరణ్య,బి.ఆర్.ఎస్వీ నాయకులు మొయినుద్దీన్, కంచర్ల రామారావు, బర్ల అన్వేష్, బండ్ల ప్రశాంత్,గూని యశ్వంత్, సాంబ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మాటాలు నమ్మితే మన బతుకులు ఆగమే

(మొదటి పేజీ తరువాయి)

కుందనపల్లి గ్రామస్థులకు యాష్ బుడిద కష్టాలకు కారణం కాంగ్రెస్ పార్టి అన్నారు. కుందనపల్లి గ్రామాన్ని కార్పోరేషన్ లో విలీనం చేస్తే అప్పటి ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ దగ్గరకు కుందనపల్లి గ్రామ ప్రజలు వేల్లి తిరిగి గ్రామపంచాయతి ఎర్పాటు చేయుంచాలని విన్నవించిన పని జరగలేదన్నారు. తాము ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత మెదటిగా కుందనపల్లి గ్రామాన్ని గ్రామపంచాయతిగా ఎర్పాటు చేయాలని సిఎం కేసీఆర్ కి విన్నవించి తిరిగి గ్రామపంచాయతి ఎర్పాటు చేయుంచామన్నారు. కుందనపల్లి గ్రామాన్ని తరలించి పునారావాసం కల్పించాలని గ్రామస్తులతో కలసి ఆయ్యప్ప స్వామి మాలలో కాళ్లకు చెప్పులు లేకుండా మండుటేండలో కుందనపల్లి గ్రామం నుండి పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయం వరకు 30 కీలోమీటర్లు పాదయాత్ర చేశానని గుర్తు చేసారు. పాదయాత్ర మూలంగా ఎన్టీపీసీ మెడలు వంచామని ఎన్టీపీసి కుందనపల్లి గ్రామాన్ని తరలించే ప్రయత్నం చేశామని అన్నారు. ఒక్క అవకాశం ఇవ్వాలని దొంగ మాటాలు చెబుతూ దొంగ మెక్కులు మెక్కుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు వస్తున్నారని వాళ్ల మాటలు నమ్మి మ్మెసపోవద్దన్నారు. నాడు వై.ఎస్.ఆర్ ప్రభుత్వం లో శాప్ చైర్మన్ గా ఉన్న మాక్కాన్ సింగ్ ఈ ప్రాంతానికి ఒక గ్రౌండ్ అయున తీసుకువచ్చాడా... గ్రామంలో ఒక యువకులు ఒక క్రికెట్ కిట్ అయునా ఇచ్చాడా అని ప్రశ్నించారు. సిఎం కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమం ప్రతి ముఖంలో అనందం నిండిందన్నారు. హనుమంతుని గుడిలేని ఊరులేదని సిఎం కేసీఆర్ సంక్షేమ పథకం అందని గడప తెలంగాణ రాష్ట్రంలో లేదన్నారు. సబ్బండ వర్గాలకు లబ్ది చేకూరేలా బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో రూపోందించారని మానవీయ కోణంలో ఆలోచన చేసారని రైతు బంధు ద్వారా ఎకరాకు 13 వేలు, తెల్లకార్డు కలిగిన ప్రతి ఒక్కరికి కేసీఆర్ భీమా ప్రతి ఇంటికి ధీమా పథకం, అసలా ఫించన్లు 5 వేలకు పెంపు, ఆర్హులైన లబ్ధిదారులకు 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్, అన్నపూర్ణ పథకం ద్వారా సన్నబియ్యం పంపిణి, సౌభాగ్య లక్ష్మి పథకం అర్హులైనా మహిళలకు 3వేల భృతి, ఆర్యోగ శ్రీ 15 లక్షల వరకు పెంచడం జరిగిందన్నారు. రామగుండం నియోజవర్గ ప్రజల ఋణం తీర్చుకోవడానికి సిఎం కేసీఆర్ అశీస్సులతో మెడికల్ కళాశాల తీసుకువచ్చానన్నారు. మనకు మంచి చేసిన సీఎం కేసీఆర్ను హ్యాట్రిక్ సి ఎం చేయాలని, కారు గుర్తుకు ఓటు వేసి దించలన్నారు. అక్బర్ నగర్ కుందనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక రాంమూర్తి రాము రాజేందర్ యువకులు వినిత్ ప్రశాంత్ వంశీ సాయి చాంద్ బాలక్రిష్ణ శ్రావన్ కార్తిక్ నవీన్ తో పాటు 100 మంది యువత బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరారు. వారిని ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ అముల నారాయణ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు నాయకులు గోపు అయులయ్య యాదవ్ తిరుపతి నాయక్ బోడ్డుపల్లి శ్రీనివాస్ సంపత్ చౌదరి అలేటీ గణేష్ కోల సంతోష్ గౌడ్ తంబాడి శంకర్ ఇసంపల్లి తిరుపతి సర్వర్ ఇమ్రాన్ అల్లి గణేష్ సారయ్య నాయక్ సాజిద్ ఇమామ్ జహిర్ తోటపల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి గెలుపు కోసం తనయుడు ప్రచారం

**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 14 వ అక్షరం న్యూస్ :** 60 డివిజన్ లో పాలేరు నియోజకవర్గ సిపిఎం పార్టీ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ తమ్మినేని తనయుడు తమ్మినేని సంఘమిత్ర శివ మంగళవారం రామన్నపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టులపై తమ్మినేని రాజీలేని పోరాటం చేశారని అన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల కోసం సైకిల్ యాత్ర నిర్వహించడం జరిగిందని ప్రజా



సమస్యల పైన తమ్మినేనికి పూర్తి అవగాహన ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జి సంగయ్య పార్టీ మండల కమిటీ సభ్యులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు రామన్నపేట శాఖ కార్యదర్శి కూచిపూడి మధు కూచిపూడి గోపయ్య డివైఎఫ్ఐ నాయకులు పడిగల నాగేశ్వరరావు మండల కమిటీ సభ్యులు తాటికొండ శ్రీను కూచిపూడి వెంకన్న చావా వెంకటేశ్వర్లు కూచిపూడినాగేశ్వరావు జానీ రియాజ్ బాబా రజాలి ధరావత్ రాందాస్ భూక్యహర్ సింగ్ కూచిపూడి నాగేశ్వరరావు కూచిపూడి నవీన్ రేబల్లి తిరపయ్య రేపల్లి రవి పడిగల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# బరిలో బలంగా ముగ్గురు... గట్టెక్కేదెవరు ??

(మొదటి పేజీ తరువాయి)




మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా భానోత్ శంకర్ నాయక్ ప్రజల ఆశీస్సులతో గెలిచి పది సంవత్సరాలు ఎమ్మెల్యే పదవిలో కొనసాగారు.అయితే 2023 అసెంబ్లీ ఎన్నికలలో మానుకోట నియోజకవర్గ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని చర్చ జరుగుతుంది. మార్పు ఎవరికి లాభం చేకూర్చనుంది అనేది నియోజకవర్గంలో ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.. .

**- గులాబీల బలమెంత.? ప్రజల్లో ఉన్న అండెంత..?**

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. 10 సంవత్సరాలలో చేసిన అభివృద్ధి ఏ పార్టీలు చేయలేదని బలమైన నమ్మకంతో మళ్లీ నేనే గెలుస్తానని మానుకోటలో హైట్రిక్ విజయం సాధిస్తానని దృఢ సంకల్పంతో ప్రచారంలో శంకర్ నాయక్ ముందుకు సాగుతున్నారు. అయితే మానుకోట ప్రజలు మార్పు జరగాలనే చర్చ ఆ నోట ఈ నోట వినబడడంతో అభ్యర్థుల మనసులో కాస్త భయాన్ని పుట్టిస్తుంది.ప్రజలకు ఇచ్చిన పథకాలు మళ్లీ ఇచ్చే పథకాలు ప్రచారంలో ఆయుధంగా ఉపయోగించాలని ప్రయత్నం చేస్తున్నారు.అయితే మానుకోటలోని పలు గ్రామాలలో ప్రజలు అధికార పార్టీపై గుర్రుగానే ఉన్నారు.ప్రచారానికి వెళ్లినప్పుడు అక్కడక్కడ గ్రామాలలోని ప్రజలు అధికార పార్టీ నాయకులను అడుగడుగున అడ్డుకుంటూ నిలదీస్తున్నారు.దళిత బంధు,గృహలక్ష్మి,బిసిబందు లాంటి పథకాలు టిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఇచ్చారనే ఆరోపణ సైతం అధికార పార్టీపై ఉంది. విద్యార్థుల,నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం నెరవేర్చలేదని యువకులలో అధికార పార్టీపై ఆవేశం ఉంది.మరి ప్రజలలో ఇంత అసమ్మతి నడుమ మానుకోట బిఆర్ఎస్ అభ్యర్థికి కలిసొచ్చేనా లేదా వేచి చూడాలి...

**- చేతికి చేయూత దొరికేనా...??**

మానుకోట నియోజకవర్గంలో ప్రధాన పార్టీఐనా కాంగ్రెస్ అభ్యర్థి మురళి నాయక్ ప్రచారంలో జోరు పెంచారు.అధికార పార్టీ తప్పులను ఎత్తిచూపడంలో మురళి నాయక్ నిర్భయంగా నిలదీస్తున్నారు.కాంగ్రెస్ నాయకులు వెనుకబడిన మురళి నాయక్ ప్రజల్లో ఉంటారన్నది కాంగ్రెస్ పార్టీకి కలిసొచ్చే అవకాశం కనిపిస్తున్నాయి.ఆరు గ్యారెంటీలతో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు.ఆపదలో అండగా ఉంటూ ప్రజలలో చెదరని ముద్ర వేసుకున్నారు. గిరిజన బంజారా జాతి బిడ్డగా తండాలలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.ఏ గ్రామానికి వెళ్లిన మురళి నాయక్ కు ప్రజలు బ్రహ్మరథం పడుతూ స్వాగతిస్తున్నారు.అటు యూత్ ఫాలోయింగ్ మురళి నాయక్ కు మెండుగానే ఉందని చెప్పవచ్చు.మానుకోటకు కంచుకోటగా ఉన్న కాంగ్రెస్ పార్టీ గత వైభవాన్ని తీసుకొస్తుందనే చర్చ జరుగుతుంది.వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని మానుకోట ప్రజలు చేతికి చేయూతనిస్తారా మురళి నాయక్ కు పట్టం కడతారా లేదా వేచి చూడాలి...

**- కాషాయానికి ఈసారైనా కలిసొచ్చేనా...??**

బీజేపీ నుంచి జాటోత్ హుస్సేన్ నాయక్ మానుకోట బరిలో నిలిచారు.ప్రజా ఆశీర్వాద యాత్ర పేరుతో గత నెల నుంచి ప్రచారం మొదలు పెట్టారు.గతంలో నియోజకవర్గంలోని పేద బిడ్డలకు ఆసరగా నిలిచారనే చెప్పవచ్చు.ఏ ఇంట్లో విషాదం తలెత్తినా.. హుస్సేన్ నాయక్ చేరుకొని ఆ కుటుంబాలను పలకరించేవాడు. నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాల్లో బీజేపీకి ఓటు బ్యాంక్ లేకపోవడం హుస్సేన్ నాయక్‌ను కొంత ఇరకాటంలో పడేసే అవకాశాలు లేకపోలేదు.ప్రజా సమస్యలపై ప్రశ్నించడం,ఎమ్మెల్యే అక్రమాలపై కొన్ని సందర్భాల్లో నేరుగా నిలదీసిన సందర్భాలు హుస్సేన్ నాయక్‌కు కలిసిరానున్నాయి.కానీ గ్రామాలలో కాషాయం అంతంత మాత్రం ఉండటంతో బిజెపి కి గడ్డు కాలమే నని రాజకీయ విశ్లేషకులు అంటున్న మాట.మరి మానుకోట ప్రజలు బిజెపికి పట్టంకట్టనున్నారా లేదా చూడాలి మరి...

## శ్రీకృష్ణ వేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం




**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ నవంబర్ -14 (అక్షరం న్యూస్):**భారతదేశ మొదటి ప్రధాని చాచా నెహ్రూ జన్మదినం పురస్కరించుకొని సిరిసిల్ల పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బాల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. స్వయం పరిపాలన దినోత్సవం భాగంగా 10వ తరగతి విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా తరగతులు బోధించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొని అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాజు రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని వారికి సరైన విద్యను అందించడం మనందరి బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరిశుభ్రత కార్యక్రమం



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ ఎల్లారెడ్డిపేట/ అక్షర న్యూస్/ సెప్టెంబర్ :14** యెల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో వాలంటీర్లు, అధ్యాపకులు పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఆవరణలో గడ్డిపొదలు, పిచ్చిమొక్కలు తొలిగించారు. అపరిశుభ్రంగా ఉన్న చెత్త చెదారం తొలిగించారు. ఈసందర్భంగా జాతీయసేవాపథకం ప్రోగ్రామ్ అధికారి వాసరవేణి పర్శరాములు మాట్లాడుతూ పాఠ్యాంశాలతోపాటు సహపాఠ్యాంశాలు విద్యార్థులను సర్వతోముఖాభివృద్ధి చేస్తాయన్నారు. జాతీయ సేవాపథకం ద్వారా విద్యార్థులకు సేవాభావంతోపాటు శ్రమవిలువ తెలుస్తుందనీ, ఉత్తమ పౌరులుగా ఎదుగతారనీ, కళాశాలలో జాతీయ సేవాపథకం ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించామనీ తెలిపారు. కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ క్యాతం సత్యనారాయణ, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బుట్ట కవిత, నీరటి విష్ణుప్రసాద్, కొడిముంజ సాగర్, చిలుక ప్రవళిక, అగోలం గౌతమి, బోధనేతర సిబ్బంది విమల్ కుమార్, కె.దేవేందర్, ఎం.డి తాజోద్దీన్ మరియు లక్ష్మీ,ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు అరుణ్, రాకేశ్, సంజయ్, మనోహర్ 20మంది పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ...



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ వీర్నపల్లి మండలం /నవంబర్ 14 (అక్షరం న్యూస్):** మండల శివారులో మంగళవారం ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్క వాహనాన్ని పోలీస్ సిబ్బందితో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై నవత మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో తనిఖీల్లో అక్రమ మద్యం కఠిన చర్యలు తప్పవు ప్రచార వాహనానికి సరైన పత్రాలు పరిమిషన్ లేకుంటే సీజ్ చేస్తామని తెలియజేశారు. సరైన ఆధారాలు లేకుండా 50 వేల కంటే ఎక్కువ అమౌంట్ తీసుకువెళ్లినట్లయితే సీజ్ చేయడం జరుగు తుందిని అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు, ఇతర అవసరాలకు డబ్బులను తీసుకెళ్తున్న వారు సరైన పత్రాలతో డబ్బు లు తీసుకెళ్లాలని సూచించారు. నగదుకు బంగారు ఆభరణాలు సంబం ధించిన తగిన ఆధారాలు, ధ్రువపత్రాలను వెంటే ఉంచుకోవడం ఉత్తమ మ న్నారు.ఎన్నికల నియమావళిని అందరూ పాటిస్తూ వాహనాల తని ఖీలకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి

- వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- మాజీ ఎమ్మెల్యే విజయ్



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా నవంబర్ 14 అక్షరం న్యూస్:** మండలంలోని పందిళ్ళ, ఆరెపల్లి, లక్ష్మీపూర్ పెద్దంపేట్, ఊషనపల్లి, గంగారం, మంగపేట, కునారం, వెన్నంపల్లి, గ్రామంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు పర్యటించారు. వారికి గ్రామంలోని మహిళలు కోలాటలతో పూల వర్షాలతో స్వాగతం పలికారు. కాంగ్రెస్ శ్రేణులు జై కాంగ్రెస్ జై విజ్జన్న అను నినాదాలతో పల్లె గ్రామాలన్ని సందడిగా మారాయి.ఈ సందర్భంగా విజయ రమణారావు మాట్లాడుతూ 30 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న ఏ రోజు కూడా ఎవరిని మోసం చేయలేదు.స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పెద్దపల్లి నియోజకవర్గంలోని సహజ సంపాదను దోచుకొని ప్రజలను మోసం చేస్తూ నియోజకవర్గన్ని నాశనం చేసారు. మనోహర్ రెడ్డి చిల్లర రాజకీయలకు స్వస్తి పలికే రోజులు దగ్గర పడ్డాయి, నీకు ప్రజలే బుద్ధి చెప్పుతారు అని తెలిపారు.నాకు ఒక్క అవకాశం కల్పిస్తే పెద్దపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాను అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారంటీలను అమలు చేస్తామన్నారు.పదేళ్ళుగా ప్రజలనూ అబద్ధపు హామీలతో మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గజానవేన సదయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి మునీర్, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, మండల యూత్ అధ్యక్షుడు సోన్నాయి టెంకం శివరామకృష్ణ, ప్రధాన కార్యదర్శి పులి ఇంద్రకరణ్ రెడ్డి (బాజీ పటేల్) గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లం దేవేందర్ యాదవ్, ఎనగంటి రవి, మాజీ ఎంపీటీసీ బంగారి రమేష్, సబ్బని రాజమల్లు,రానవేన శ్రీనివాస్, క్రాంతి కుమార్, ఆషాడపు సురేష్, ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఎండి రహీమ్ ఖాన్, మేడి అశోక్ గౌడ్, కొండిల్ల ప్రశాంత్, గరిగంటి ఐలయ్య, ఎనగంటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం





- **వేములవాడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అది శ్రీనివాస్.**

**నమిలిగుండుపల్లిలో కాంగ్రెస్ రోడ్ షో లో ఆదరించిన మహిళామణులు**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 14 (అక్షరం న్యూస్):** తెలంగాణరాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని వేములవాడ కాంగ్రెస్ పపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అది శ్రీనివాస్ అన్నారు..మంగళవారం రోజున వేములవాడ మండలంలోని నమిలిగుండుపల్లి లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మీ మధ్య ఉన్న మీ ఇంటి బిడ్డాగ వస్తున్నాని ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు..
నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ సరైన ఇంజనీరింగ్ ప్రణాళిక లేకుండా మేడిగడ్డ ప్రాజెక్టు,అన్నారం ప్రాజెక్టులను, నాణ్యత లేకుండా నిర్మాణం చేసి ప్రాజెక్టుల పేరుతో ఐదు లక్షల కోట్లు అప్పు తెచ్చరాని తెచ్చిన అప్పుతో ఆంధ్ర కేసీఆర్ బాగుపడ్డాడు. కానీ కాలంలోనే ప్రాజెక్టులు కింగిపోయినాయని ఎద్దేవా చేశాడు.. తెలంగాణను ఇచ్చిన సోనియా గాంధీ 6 గ్యారంటీలతో కాంగ్రెస్ మేనిఫెస్టోను విడుదల చేసింది అది మహాలక్ష్మి పథకం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆర్టిసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతు భరోసా క్రింద ప్రతి ఏటా 15 వేల రూపాయలు, కౌలు రైతులకు వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు, గృహజ్యోతి ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్స్ ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు అర్హులైన వారికి ఐదు లక్షల రూపాయలతో ఇల్లు నిర్మాణం చేసి ఇచ్చుట, ఈ ఆరు గ్యారెంటీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని తెలిపారు. అంతేకాదు నియోజకవర్గ ప్రజల కష్టాలలో నేను భాగస్వామిని అవుతానని తెలుపుతూ నియోజకవర్గంలో అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# అందరూ ఎన్నికల నియమావళి పాటించాలి



**రాజన్న సిరిసిల్ల జిల్లా /వీర్నపల్లి మండలం /నవంబర్ 14 (అక్షరం న్యూస్):** వీర్నపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోగల కంచర్ల గ్రామంలో ప్రజలతో పోలీస్ సిబ్బంది ఎన్నికల నిబంధన శాంతియుత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి ప్రజలు సహకరించాలి ప్రజలను ప్రభావితం చేసే వస్తువులు రవాణా ప్రవర్తన నియమావళి ఎన్నికల కమిషన్ ప్రవేశపెట్టిన సువిధ, సి-విజిల్ యాప్ ప్రజలు ఫిర్యాదు చేసుకోవచ్చని అవగాహన కల్పించారు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎలాంటి ఫిర్యాదులు ఉన్న ఎన్నికల సంబంధించిన ఉల్లంఘనలు ఏమైనా ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని ఎస్సై నవత సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో వివిధ పార్టీలకు చెందిన నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ప్రవర్తన నియమావళి గురించి అవగాహన కల్పించడంతో పాటు పార్టీలకు సంబంధించిన ర్యాలీలు మీటింగ్లు మైక్ పర్మిషన్ మొదలైన వాటికి అనుమతులు తీసుకోవాలని పార్టీ నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్య వైశ్య కుల బాంధవులు అందరికీ అండగా ఉంటాం

- ఆశీర్వదించి గెలిపించండి..
- రామగుండం శసనసభ్యులు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.



**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 14/ అక్షరం న్యూస్:** ఆర్య వైశ్య కుల బాంధవులు అందరికీ అండగా ఉంటానని ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించి గెలిపించాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరారు. మంగళవారం ఎన్టిపిసి ఆర్య వైశ్య కుల బంధువుల తో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రామగుండం నియోజకవర్గాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మంత్రివర్యులు కేటీఆర్ ఆశీస్సులతో అభివృద్ధిలో ముందు బాగనా ఉంచామని అన్నారు. నియోజకవర్గంలో మెడికల్ కళాశాల ఐటీ పార్క్ సబ్ రిజిస్టర్ కార్యాలయం మాంజూరు చేయుంచామని చెప్పారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయించి ఈ ప్రాంత భవిష్యత్తును పెంచామని చెప్పారు. రామగుండం నియోజకవర్గం అభివృద్ధి కోరుకునే బంధవులంతా ఇక్కధ జరిగిన అభివృద్ధిపై చర్చ పెట్టాలన్నారు. ఆర్య వైశ్య కుల బంధువులందరూ ఒక తాటిపైకి వచ్చి ఎన్నికల్లో తమను ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక రావు కార్పొరేటర్లు ఎం.వి.రమణారెడ్డి కల్వచర్ల కృష్ణవేణి భూమయ్య కుమ్మరి శ్రీనివాస్ ఆర్య వైశ్య కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# బాల సదనం భవనాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

- 6 నుంచి 18 సంవత్సరాల వయస్సు గల నిరాశ్రయులైన బాలికలకు వసతి



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ -14 అక్షరం న్యూస్:** జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లిలో నిర్మించిన బాల సదనం భవనాన్ని మంగళవారం ప్రారంభించారు.
జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు. బాలల దినోత్సవం నాడు బాల సదనం ప్రారంభించడం సంతోషకరమని, ఇందులో అనాధలు, పాక్షిక ఆనాధలకు, రక్షణ, సంరక్షణ అవసరమైనటువంటి 6 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలలోపు ఆడపిల్లలకు వసతి సౌకర్యము కల్పించినట్లు తెలిపారు.
పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలకు దోహదపడే విధంగా అవసరమైన అన్ని చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని, పిల్లల్లో మానసిక, శారీరక అభివృద్ధికి కావాల్సిన అన్ని ఆటలు కూడా అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ సుగుణ, సిడిపిఓ పెద్దపల్లి కవిత, సిడిపిఓ మంథని పద్మ, డిసిపిఓ కమలాకర్ , చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్స్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంకు వచ్చి పోయే "అతిథులు" అవసరం లేదు

**- ఎన్నికల్లో ఆత్మగౌరవం... ఆత్మవిశ్వాసంతో పోటీలో ఉన్నా**
**-రూ.135 ట్రాఫిక్ చాలాన్ కట్టలేదని పిర్యాదు చేసిన వ్యక్తి నిజస్వరూపం ప్రజలు తెలుసుకోవాలి**
**- గత ఎన్నికల్లో ఓటమి పాలైనా ఇంకా ఆ దొరకు బుద్ధి రావడం లేదు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి : యెర్రా కామేష్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 14 /అక్షరం న్యూస్:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కుతో తాను కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్నట్లు బీఎస్పీ కొత్తగూడెం నియోజకవర్గ అభ్యర్థి కామేష్ అన్నారు. మన కామేష్- మన కొత్తగూడెం కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం మున్సిపల్ వార్డుల్లో 25,26,27,35వ వార్డుల్లో మంగళవారం అశేష ప్రజనికంతో పర్యటించారు. బీఎస్పీ అభ్యర్థి కామేష్ ను చూసి ఆటో డ్రైవర్లు సైతం తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో జనరల్ స్థానంలో దళితుడినైనా తాను పోటీ చేయడం ఇష్టం లేని ఒక వ్యక్తి తనపై తప్పుడు ఫిర్యాదులు చేశాడని అన్నారు. తనతో పాటు మరో 20 మందిపై కూడా ఫిర్యాదులు చేసినట్లు వాపోయాడు. తనపై ట్రాఫిక్ చాలన్ రూ.135 రూపాయలు కట్టలేదని పిర్యాదు చేసి అయన హెూదాను ఆయనే తగ్గించుకున్నరాన్నరు. ప్రజాక్షేత్రంలో ఎవరైనా పోటీ చేయవచ్చునని తమ అదృష్టాన్ని పరీక్షించుకోవచ్చునని తెలిపారు. తాను దొరననే అహంకారంతో తనపై పోటీ చేసేవాళ్లు గిరిజనులు, దళితులు,బీసీలు ఉండవద్దని ఒకే ఒక అక్కసుతో ఇలా వ్యవహరించడం తగదన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం నుంచి గత ఎన్నికల్లో ఓటమి పాలైన ఇంకా సదరు ఆ దొరకు బుద్ధి రావడం లేదని అన్నారు. ఇదేమి రాజరిక పాలన కాదని ప్రజాస్వామ్యంలో ఎవరైనా ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చునని తెలిపారు. ప్రజల మధ్యలోకి వచ్చి వారి సమస్యలను పరిష్కరించి ఎన్నికల్లో గెలవాలని సూచించారు. కొత్తగూడెంకు అతిథిగా వచ్చి నోట్ల కట్టలతో డబ్బు అహంకారంతో నియోజకవర్గం ప్రజలను కొనుక్కొని ఓట్లు వేయించుకుంటాననంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని అన్నారు. తనకు 90% పైగా ఉన్న గిరిజన దళిత బహుజనుల మద్దతు ఉందని స్పష్టం చేశారు అన్ని వర్గాలను కలుపుకొని పోతుంటే జీర్ణించుకోలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, గెలుపు ఓటమి ప్రజాస్వామ్యంలో సహజమేనని గుర్తు చేశారు. గెలిచినా ఓడిన ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడమే తనకు తెలుసునని అన్నారు. ఓటమి చెందిన సదరు వ్యక్తి కనీసం నియోజకవర్గ ప్రజలను ఒక్కసారి కూడా పలకరించలేదని నామినేషన్ చివరి రోజు నోట్ల కట్టలతో కొత్తగూడెంలోకి దిగి చక్రం తిప్పుదాం అనుకుంటే కుదరదనన్నారు. అనుక్షణం ప్రజల శ్రేయస్సు వారి అభివృద్ధి కోసం పోరాడే తనకు ఈ ఎన్నికల్లో ప్రజల మద్దతు ఉందని స్పష్టం చేశారు. ఎవరిని కుయుక్తులు పడిన తన గెలుపును అడ్డుకోలేరని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు, సాయి, పగవల రుద్రయ్య, రయారకుల జగదీష్,అవల ప్రవీణ్ కుమార్, అముధల మధు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బీజేపీ రాబోతోంది

- సిరిసిల్ల బీజేపీ అభ్యర్థి రాణిరుద్రమ



**రాజన్న సిరిసిల్ల / గంభీరావుపేట / నవంబర్ 14 (అక్షరన్యూస్):** గంభీరావు పేటమండలంలోని కొత్తపల్లి,ముచ్చర్ల,రాజుపేట గ్రామాలలో సిరిసిల్ల బిజెపిఅభ్యర్థిరాణిరుద్రమపర్యటించారు.ఇంటింటా తిరిగి ఓట్లు అడిగారు.బారీ మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ హామి ఇచ్చిన హామీలేవీ అమలుకాలేవనీ.దళిత సీఎం ను చేయలేదనీ.దళితులకు మూడేకరాల భూమి ఇవ్వలేదు.రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయలేదు.కొత్తపెన్షన్లు,కొత్త రేషన్లు కార్డులు పేదలకు అందలేదన్నారు.ఊరూరా బెల్ట్ షాపులు వచ్చాయనీ.బెల్ట్ షాపుల ద్వారా వచ్చే రాబడితో ప్రభుత్వాన్నికేసీఆర్.నడుపుతున్నారన్నారు.కేసీఆర్ సంపాదన కోసం పేదలుబలవుతున్నారనీ,బీజేపీ పాలన ప్రజాదక్షత గల పాలన అన్నారు.మోడీ పాలనలో దేశం పురోగమిస్తోందనీ మోడీ నాయకత్వాన్నిదేశంఅంతాబలపరుస్తోందన్నారు.కేటీఆర్ ను గద్దె దించి సిరిసిల్లలో తనకు ఒక్క అవకాశం ఇవ్వాలనీ.మోడీ పాలన తెలంగాణలో రావాల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఆయా గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు హక్కు పై అవగాహన సదస్సు..




**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 14/ అక్షరం న్యూస్ 23-** రామగుండం నియోజకవర్గ పరిధిలో జిల్లా అదనవు కలెక్టర్(స్థానిక సంస్థలు), రామగుండం నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ (ఆర్.ఓ) అరుణశ్రీ (ఐఏఎస్) ఆదేశాల మేరకు స్వీప్ (సిస్టమాటిక్ వొటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రాల్ పార్టిసిపేషన్) ఆధ్వర్యంలో ఓటరు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం స్వీప్ నోడల్ అధికారి స్వరూప రాణి పాల్గొన్నారు. రామగుండం నియోజకవర్గం పరిధిలో చైతన్య రథంతో కళాజాతర బృందం కళాకారులచె గోదావరిఖనిలోని సీతానగర్,రాంనగర్,వినోద నగర్,మార్కెట్ ఏరియా,హనుమాన్ నగర్,శివాజీ నగర్, చౌరస్తా ఏరియా,విటల్ నగర్,5-ఇన్ క్లైయిన్ చౌరస్తా ప్రాంతాల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఓటు ప్రాధాన్యత గురించి కళాకారులు గేయ,ఆట,పాటలతో ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీఈవో.లు, జూనియర్ అసిస్టెంట్ లు,మునిసిపల్ సిబ్బంది, ఐ.సి.డి.ఎస్. సిబ్బంది, ట్రాన్స్ జెండర్ లు, ఆర్.పి.లు,ఆశ వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖమ్మం లో బిఆర్ఎస్ పార్టీకి షాక్.....



**ఖమ్మం జిల్లా /ఖమ్మం టౌన్ / నవంబర్ 14 అక్షరం న్యూస్ :** ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ముక్తార్ దంపతులు కాంగ్రెస్ పార్టీ ఖమ్మం అసెంబ్లీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధులకు స్వేచ్ఛ లేదు అని, తుమ్మల నాగేశ్వర గెలుపు కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, మహమ్మద్ జావిద్, కార్పొరేట్లు జగన్ మురళి నారాయణరావు, నాగులు మీరా ముస్తఫా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో చిల్డ్రన్స్ డే వేడుకలు



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 14 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యా నికేతన్ లో ఈ రోజు జాతీయ బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ రోజు మనం జాతీయ బాలల దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. నెహ్రూ కి పిల్లలు అంటే చాలా ఇష్టం కావున ప్రతి పాఠశాలలో చిల్డ్రన్స్ డే ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా స్థానిక మినీ టాంక్ బండ్ ని సందర్శించారు. పిల్లలంతా ఆనందంతో కేరింతలు కొడుతూ, ఆటలు ఆడుతూ ప్రకృతిని ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, నవీన్, స్రవంతి, నాసియా, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## భూమిలేని ప్రతి పేద కుటుంబానికి ఒక ఎకరం మహిళల పేరిట పట్టా చేస్తాం

**- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష**



**పెద్దపల్లి రూరల్ నవంబర్ 14 అక్షరం న్యూస్:** పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామంలో నేడు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు ప్రచారం నిర్వహించి, బీఎస్పీ మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.కాన్షీయువ సర్కార్ యువతకు పదేళ్లలో పది లక్షల ఉద్యోగాలు, అందులో మహిళలకు 5 లక్షల కొలువులు కేటాయిస్తామన్నారులిబహుజన రైతు భీమా ప్రతి పంటకు కనీస మద్దతు ధర, రైతులకు విత్తు నుండి విక్రయం వరకు ఖచ్చితమైన ప్రభుత్వ రాయితీ. ధరణి పోర్టల్ రద్దు చేస్తాం అన్నారులిదొడ్డి కొమురయ్య భూమి హక్కులి భూమిలేని ప్రతి పేద కుటుంబానికి ఎకరం భూమి మహిళల పేరిట పట్టా చేస్తామన్నారు లిచాకలి ఐలమ్మ మహిళా జ్యోతిలి మహిళా కార్మికులు, రైతులకు ఉచిత వాషింగ్ మెషిన్, స్మార్ట్ ఫోన్ మరియు డ్రైవింగ్ శిక్షణ. అంగన్వాడి ఆశా వర్కర్ల ఉద్యోగాల క్రమబద్ధీకరణ, మహిళా సంఘాలకు ఏటా లక్ష ఇస్తామన్నారుఈ కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ మహిళా కన్వీనర్ ఆముదల అరుణ, స్థానిక గ్రామస్థులు రమిల్ల రమేశ్, పట్నం రాజయ్య, శేశక్ స్వేరో, మమత, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 14 అక్షరం న్యూస్:** పాలకుర్తి మండలం జయ్యారం ఎస్సీ హాస్టల్లో వాచ్ మెన్ గా విధులు నిర్వహిస్తూ వార్డెన్ గా పదోన్నతి పొందిన రామిడి తిరుపతి పై, పదోన్నతి కల్పించిన అప్పటి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి నాగైలేశ్వర్ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రిజర్వేషన్ పరిరక్షణ సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షుడు కర్రె రవీందర్ డిమాండ్ చేశారు. పెద్దపల్లిలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వికలాంగుల బ్యాక్ లాగ్ కోటాలో వాచ్ మెన్ ఉద్యోగం పొందిన తిరుపతి నిబంధనలకు విరుద్ధంగా హెచ్ డబ్ల్యు ఓ గా పదోన్నతి పొందాడని ఆరోపించారు. కంటి చూపు సక్రమంగా లేని వ్యక్తి రాత్రి పూట హాస్టల్ విద్యార్థులకు ఏరకంగా సేవలందిస్తాడని ప్రశ్నించారు. ఈవిషయమై జిల్లా అధికారులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఎక్కిరాల రాజు, జిల్లా అధ్యక్షుడు కల్వల రాజశేఖర్, ఉపాధ్యక్షుడు కాంపెల్లి ఆకాష్ కుమార్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి పెద్దపల్లి రియల్ ఎస్టేట్ సంక్షేమ సంఘం సోదరులు

**- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన విజయరమణారావు**

**- విజ్జన్న గెలుపే మా లక్ష్యం అంటున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు**



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 14 అక్షరం న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ ఎన్ని తప్పుడు వాగ్దానాలు చేసిన ప్రజలను నమ్మేలా లేరని రానున్న అసెంబ్లీ ఎలక్షన్లలో తగిన గుణపాఠం చెప్తారని పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయరమణారావు అన్నారు. పెద్దపల్లి జిల్లాకి చెందిన రియల్ ఎస్టేట్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పెగడ రమేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి గుజ్జుల కుమార్ ఆధ్వర్యంలో రియల్ ఎస్టేట్ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో విజయరమణారావు సమక్షంలో మంగళవారం రోజున వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో శిలారపు మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులు, ఉనుకొండ మధు సెక్రటరీ గుజ్జుల వీరస్వామి క్యాషియర్ దుస్స సుధాకర్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొంగని సదయ్య గౌడ్ కార్యవర్గ సభ్యులు బెజ్జంకి శ్రీనివాస్ సలహాదారులు వీరితో పాటు పెద్ద ఎత్తున పెద్దపల్లి పట్టణానికి చెందిన తెలంగాణ మ్యాట్రిమోనియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సోదరులు ఇయాజ్ జహీదా బేగమ్ సల్మా సఫియా శామీమ్ హసీన్ ఆసియాతో పాటు పలువురు పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణారావు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికి ఈ నెల 30 న జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసే విధంగా కృషి చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు యువకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# 6 నుండి 9 తరగతి విద్యార్థులకు ఉపన్యాస పోటీలు

**- జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పిఎం షేక్**

**పెద్దపల్లి టౌన్ నవంబర్ 14 అక్షరం న్యూస్:** జాతీయ ప్రకృతి వైద్య దినోత్సవమును పురస్కరించుకొని అన్ని ప్రభుత్వ పాఠశాలలో గురుకుల పాఠశాలలతో సహా 6 నుండి 9వ తరగతి విద్యార్థులకు మానవ జీవన విధానంలో ప్రకృతి పాత్ర అంశంపై తెలుగు భాషలో ఉపన్యాస పోటీలు నిర్వహించబడుతాయని పెద్దపల్లి జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పిఎం షేక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు ప్రకృతిని పరిరక్షించు కోవాలనే స్పృహ బాల్యంలోనే పిల్లలకు గ్రహణపరచడానికి ప్రకృతి విధ్వంసం వలన ప్రాణులకు తీవ్ర నష్టం కలుగుతుందనే పరిస్థితిని అర్థం చేయించడానికి ఈ ఉపన్యాస పోటీలు దోహ దపడతాయని అన్నారు 15న ప్రతి మండలంలోని మండల వనరుల కేంద్రంలో గాని మండల కేంద్రంలో ఎంపిక చేసిన ఉన్నత పాఠశాలల ఆవరణలో మండల స్థాయి పోటీలను నిర్ణయించిన మండల నిర్వాహకుల ఆధ్వర్యంలో నిర్వహించా లన్నారు మండల స్థాయిలో ప్రథమ స్థానం వచ్చిన విద్యార్థిని జిల్లాస్థాయి పోటీలకు పంపాలన్నారు 17న జిల్లా స్థాయి పోటీలను పెద్దపల్లి ఎమ్మార్సీ భవనంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు జిల్లాస్థాయి పోటీలలో ప్రథమ బహుమతి పొందిన విద్యార్థిని 18న జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామని తెలిపారు. జిల్లా స్థాయి పోటీలలో ప్రథమ బహుమతి రూ.3 వేలు ద్వితీయ బహుమతి రూ.2 వేలు తృతీయ బహుమతి రూ.1000 నగదు అందించ నున్నట్లు చెప్పారు. రాష్ట్రస్థాయి పోటీలలో ప్రథమ బహుమతి రూ.12 వేలు ద్వితీయ బహుమతి రూ.9 వేలు తృతీయ బహుమతి రూ.6 వేలు అందించ బడునని వివరించారు ఉపన్యాస పోటీలు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల వేదిక సహకారంతో నిర్వహించబడుతున్నాయని తెలిపారు పాఠశాల మండల జిల్లాస్థాయి ఉపన్యాస పోటీల నిర్వహణలో ఏవైనా సందేహాలున్నట్లయితే సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల వేదిక పెద్దపల్లి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మార రమేష్ ఫోన్ 7729983580 గడ్డం రాజనర్సు 9701407373 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు.

# రాజన్న ఆలయంలో కార్తీకమాస వేడుకలు ప్రారంభం...

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 14 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం కార్తీకమాస వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 12 నుండి డిసెంబర్ 12వ తేదీ వరకు కార్తీకమాస వేడుకలు నెల రోజులపాటు రాజన్న ఆలయంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమా శంకర్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ స్థానాచార్యులు మాట్లాడుతూ కార్తీక మాస ప్రారంభం సందర్భంగా రాజన్న ఆలయంలో ఆకాశదీపం వెలిగించినట్లు ఆయన తెలిపారు. కార్తీకమాసం ప్రారంభం కాగానే దేవాలయాల్లో ధ్వజ స్తంభానికి ఆకాశ దీపం



వెళాడదీస్తుంటారని, చిన్న చిన్న రంధ్రాలు చేసిన ఓ గుండ్రని ఇత్తడి పాత్రలో నూనెపోసి ఈ దీపాన్ని వెలిగిస్తారని,ఇది ప్రతీ శివాలయంలో వెలిగించడం మనకు కనిపిస్తుంది.

ఇలా ఆ దీపాన్ని చూసినా తలచుకున్నా ఎంతో మంచిది మనలో ఉన్న నెగిటీవ్ ఎనర్జీ మొత్తం పోతుందని,ఆ కాంతిలో ఆ ప్రాంతం అంతా ఆ శివయ్య కాపాడుతాడని కూడా నమ్ముతారని,ఇంట్లో కూడా ఇలా ఆకాశదీపం వెలిగించవచ్చు

ఎత్తుగా ఒక కర్రకట్టి దానికి వేలాడదీయవచ్చు అని పెద్దలు పండితులు చెబుతారు, కొందరు ఇళ్లల్లో కూడా దీనిని కడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులతోపాటు అర్చకులు, ఆలయ సూపరిండెంట్ అల్లి శంకర్, ఇన్స్పెక్టర్ సంఖ్య పెల్లి పవన్ కుమార్, ఉన్నారు.





# స్మార్ట్ కిడ్జ్‌లో బాలల సంబురం..







**- ఆకట్టుకున్న స్మార్ట్ కిడ్జ్ చిన్నారుల వేషధారణలు, నృత్యాలు..**

**- ఓటు హక్కుపై అవగాహన పెంచిన ప్రత్యేక ప్రదర్శన...**

**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 14 (అక్షరంన్యూస్):** ఖమ్మం స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలు సంబురంగా నిర్వహించారు. తొలుత చాచా నెహ్రూ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం పాఠశాల చిన్నారులు వివిధ రకాల వేషధారణలతో ఫాన్సీ డ్రెస్ పోటీలో పాల్గొన్నారు. చంద్రయాన్-3, చాచా నెహ్రూ, అంబేద్కర్, వివేకానంద,ఇస్రో సైంటిస్ట్, డాక్టర్, అల్లూరి సీతారామరాజు, శివాజీ, పోలీస్, ఆర్మీ జవాన్, యమధర్మరాజు, వ్యోమగామి, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, రైతే రాజు, పర్యావరణాన్ని కాపాడటం, శ్రీకృష్ణుడు, సత్యభామ, నర్స్, విక్రమ్ ల్యాండర్, సెల్ఫోన్ , కలెక్టర్, భార్యతో వాదించిన భర్త, తదితర వేషధారణలతో చిన్నారులు అందరినీ అబ్బురపరిచారు. ఓటు విలువను




తెలియజేస్తూ ఓటు ప్రజాస్వామ్యానికి ఆక్సిజన్ లాంటిదని వివరించారు. వివిధ రకాల జానపద, గిరిజన, పాశ్చాత్య నృత్యాలు తో చిన్నారులు అందరినీ హుషారెత్తించారు. వ్యాసరచన, నృత్యాలు, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలలో విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణచైతన్య బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ బాలల కోసం ప్రత్యేకంగా నవంబర్ 14న చాచా నెహ్రు జయంతిని బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు. బాలల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయడానికి చిన్నారులకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరంతరం ప్రోత్సహిస్తున్నామని , పాఠశాల తల్లిదం డ్రులు తమకు సంపూర్ణ సహకారాన్ని అందించడం అభినందనీయమని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**ఓటు హక్కు పై అవగాహన పెంచిన ప్రత్యేక ప్రదర్శన..**

బాలల దినోత్సవ వేడుకల్లో పాఠశాల చిన్నారులు ఓటు హక్కు వినియోగించుకోవలసిన ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈనెల 30వ తేదీన జరుగుతున్న శాసనసభ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని తెలుపుతూ ఈ ప్రదర్శన ద్వారా సందేశమిచ్చారు. ఓటు అనేది ప్రజాస్వామ్యానికి ఆక్సిజన్ లాంటిదని, ఈవీఎంల ద్వారా ప్రతి ఒక్కరూ నవంబర్ 30న ఓటును సద్వినియోగం చేసుకోవాలని చిన్నారులు తమ ప్రదర్శన ద్వారా ఓటర్లకు అవగాహన కల్పించారు.

# రావుల పాలనలో మనకేం రావు

**- తెలంగాణలో బీజేపీ రాబోతోంది**

**-సిరిసిల్ల బిజెపి అభ్యర్థి రాణి రుద్రమ**



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ ఎల్లారెడ్డిపేట/ అక్షర న్యూస్/ సెప్టెంబర్ :14** కేసీఆర్ రావుల పాలనలో మనకేం రావు అని ప్రజలకు అర్థమైందని సిరిసిల్ల బీజేపీ అభ్యర్థి రాణి రుద్రమ అన్నారు. మంగళవారం ఆమె ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్, సింగారం,బండలింగంపల్లి గ్రామాలలో పర్యటించారు. ఇంటింటా తిరిగి ఓట్లు అడిగారు. బారీ మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ హామి ఇచ్చిన హామీలేవీ అమలుకాలేవన్నారు. దళిత సీఎం ను చేయలేదన్నారు. దళితులకు మూడేకరాల భూమి ఇవ్వలేదన్నారు. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయలేదన్నారు. కొత్తపెన్షన్లు,కొత్త రేషన్లు కార్డులు పేదలకు అందలేదన్నారు. రావుల పెత్తనంలో ప్రజలకు ఏమీ రావన్నారు. ఒక్కటి వచ్చాయన్నారు. ఊరూరా బెల్ట్ షాపులు వచ్చాయన్నారు. బెల్ట్ షాపుల ద్వారా వచ్చే రాబడితో ప్రభుత్వాన్ని కేసీఆర్ నడుపుతున్నారన్నారు.కేసీఆర్ సంపాదన కోసం పేదల సంసారాలు నాశనం చేస్తున్నరన్నారు. బీజేపీ పాలన ప్రజాదక్షత గల పాలన అన్నారు. మోడీ పాలనలో దేశం పురోగమిస్తోందన్నారు. మోడీ నాయకత్వాన్ని దేశం అంతా బలపరుస్తోందన్నారు. కేటీఆర్ ను గద్దె దించి సిరిసిల్లలో తనకు ఒక్క అవకాశం ఇవ్వాలన్నారు. మోడీ పాలన తెలంగాణలో రావాల్సిన అవసరం ఉందన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలో ఆమె పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. కాంగ్రెస్,బీఆర్ఎస్ లు ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. ఈసారి తెలంగాణలో బీజేపీ పాలన ఏర్పడబోతోందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి మండల అధ్యక్షులు తిరుపతిరెడ్డి మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు స్వామి నారాయణపూర్ బిజెపి నాయకులు వంగల రాజు కోనేటి సాయిలు బిజెవైఎం నాయకులు బోనాల సాయి మానుక కుమార్ యాదవ్ మరియు బిజెపి కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 20 వరకు అఖిల భారత సహకార వారోత్సవాలు

**- సహకార వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -14 అక్షరం న్యూస్:** నవంబర్ 14 నుంచి నవంబర్ 20 వరకు 70వ అఖిల భారత సహకార వారోత్సవాలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో 70వ అఖిల భారత సహకార వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి భారతదేశాన్ని 5 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల కొరకు తయారు చేయడంలో సహకార సంస్థల పాత అనే ముఖ్యమైన అంశంతో సహకార వారోత్సవాలను నవంబర్ 14 నుంచి నవంబర్ 20 వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.సహకార వారోత్సవాలలో భాగంగా వారం రోజుల పాటు సహకార సంస్థల విజయ గాథలు వ్యాప్తి చేయడం, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించు కోవడానికి వినియోగించు కోవాలని కలెక్టర్ సూచించారు. నవంబర్ 20 వరకు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా సహకార అధికారి సి.శ్రీమాల, అసిస్టెంట్ రిజిస్ట్రర్లు ఎన్. వెంకటేశ్వర్లు, పి.సువర్ణ, కే.అనూష, సినియర్ ఇన్స్ పెక్టర్ లు పి.సురేందర్ రెడ్డి, జి.రూప, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం..



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 14 (అక్షరంన్యూస్):** ఖమ్మంలో వచ్చే నెల 1,2,3 తేదీలలో దివ్యాంగుల ఆటలపోటీలు జరుగుతాయి. డిసెంబర్ 3వ తేదీన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా దివ్యాంగుల సేవా సమితి ఈ క్రీడోత్సవాన్ని నిర్వహిస్తున్నది. ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగే ఈ ఆటలపోటీల ముగింపు ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేయాల్సిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను వికలాంగుల హక్కుల పోరాట సమితి ప్రతినిధులు ఆహ్వానించారు. ఇందుకు ఎంపీ రవిచంద్ర సానుకూలంగా స్పందిస్తూ తప్పక హాజరవుతానని హామీనిచ్చారు. ఎంపీ వద్దిరాజును కలిసిన వారిలో ఇనప ఉపేందర్, మోరం నాగేశ్వరరావు, మాతంగి వీరబాబు, గుంజులూరి రాంబాబు,భూలక్ష్మీ, ప్రసన్న తదితరులు ఉన్నారు.

## ఘనంగా అదనపు కలెక్టర్ జన్మదిన వేడుకలు



**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 14 అక్షరం న్యూస్:** ఆత్మీయులు పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ జన్మదినం సందర్భంగా టీఎన్జీవో పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్ శ్రీ శ్యాం ప్రసాద్ లాల్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ ఎన్జీవోల సంఘం పెద్దపల్లి జిల్లా పక్షణ ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ ఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్ మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఇలాగే మీ ప్రేమ ఆప్యాయతలను , మీ సహజ తత్వం ను సహాయం చేసే గుణాన్ని కలిగి ఉండి అందరితో మంచి పేరు తెచ్చుకుంటున్నారు. ఎప్పటికీ ఇలాగే కలకాలం వర్ధిల్లాలని కోరుకుంటున్నామని తెలియజేశారుఈ కార్యక్రమంలో తెలంగాణ ఎన్జీవోల సంఘం కార్యదర్శి సందీప్ రావు అసోసియేట్ అధ్యక్షులు సుధీర్ ట్రెజరర్ శ్రీనివాస్ రూరల్ అధ్యక్షుడు సురేష్ అర్బన్ సెక్రెటరీ ప్రవీణ్ రూరల్ సెక్రెటరీ అంజి ఉపాధ్యక్షులు కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ..



**ఖమ్మం/ వైరా నవంబర్ 14 (అక్షరంన్యూస్):** వైరా, మండల పరిధిలోని గన్నవరం పరిషత్ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 165 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామానికి చెందిన యరమల నారాయణరెడ్డి ఎడ్యుకేషన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మంగళవారం వారి మనువడు శీలం ఈశ్వర రెడ్డి,నవీన రెడ్డి,దైవిక ఇషాన్ రెడ్డి ల చేతుల మీదుగా పేద విద్యార్థిని విద్యార్థులందరికీ పరీక్ష ఫ్యాడ్ లతో పాటు లాంగ్ నోట్ బుక్స్, పెన్సిళ్లు,షార్ప్నర్ల కిట్టు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగశ్రీ హాజరై వారు మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థల ద్వారా పేద విద్యార్థులకు సామాజిక కార్యక్రమాలు చేయడం అభినందనీయమని కొనేయాడారు. అనంతరం అదే గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో ఉన్న విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వనజ, అంగన్వాడి టీచర్లు అనిత తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి కేంద్రంలో బాలల దినోత్సవం



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 14 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలం అన్నారుగూడెం ఐదవ అంగన్ వాడి కేంద్రంలో మంగళవారం బాలల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు భారతీయ సంస్కృతి, సంప్రదాయం ప్రతిబింబించేలా ధరించిన వేషధారణ అందరిని ఆకట్టుకుంది. ఈసందర్భంగా ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ హాబీమున్నీషా బేగం మాట్లాడుతూ పిల్లల్లో చిన్నప్పటి నుండి జాతీయ భావం, సంస్కృతి, సంప్రదాయం, మహనీయుల చరిత్ర పట్ల అవగాహన కల్పిస్తే జీవితంలో ఉన్నత స్థితికి చేరుకుంటారన్నారు. అనంతరం చిన్నారులకు చాక్ లెట్లు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు ఇమ్మడి పద్మ, సైదమ్మ,మీనా కుమారి, వెంకటనర్సమ్మ, నాగరత్నం, కోటేశ్వరి, నాగ మల్లీశ్వరి, నాగేంద్ర,అంగన్ వాడి కేంద్రం సహాయకురాళ్లు ముత్యాలు,ఎన్నరస మరియు చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం



**రాజన్న సిరిసిల్ల జిల్లా /వీర్నపల్లి మండలం /నవంబర్ 14 (అక్షరం న్యూస్):** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 400కే సిలిండర్ 4000 పింఛన్ వివిధ సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి కేకే మహేందర్ అన్నని భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పని శివరామకృష్ణ, రాజు లక్ష్మణ్ మల్లేశం, రాజం, నర్సింగం, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ(ఎం) అభ్యర్థిని గెలిపించండి



**ఖమ్మం/ వైరా నవంబర్ 14 (అక్షరంన్యూస్):** వైరా నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం, ఎన్నికల సమయంలో ప్రజలను మోసం చేయడానికి ప్రభుత్వం ప్రకటించిన పథకాలు అమలు జరగాలంటే చట్టసభల్లో ప్రజల తరఫున మాట్లాడే కమ్యూనిస్టులు కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, అందుకు వైరా నియోజకవర్గంలో సిపిఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రాన్ని గెలిపించాలని బొంతు రాంబాబు అన్నారు. మంగళవారం సిపిఐ(ఎం) వైరా పట్టణ సభ్యుల సమావేశం చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన బోడేపుడి భవనంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో గత పది సంవత్సరాలు కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేసింది ఎమి లేదన్నారు. వైరా ప్రాజెక్టు సాగునీటి సమస్యలు అలాగే ఉన్నాయని, ప్రస్తుతం ప్రాజెక్టు కింద 20,000 ఎకరాల్లో సాగులో ఉన్న వారి పొట్ట దశకి వచ్చిందని, నీళ్లు అందక చివరి భూములు ఎండిపోతున్నా పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. వైరా నియోజకవర్గంలో కొణిజర్ల, కారేపల్లి, జూలూరుపాడు, ఏన్కూర్ మండలాల్లో 80 శాతం ఉన్న పోడు రైతుల సమస్య తీవ్రంగా ఉందని, పోడు పట్టాలు ఎన్నికలు వస్తేనే ప్రభుత్వాన్ని గుర్తుకొచ్చే పరిస్థితి ఉందని, గిరిజన యూనివర్సిటీ హామీలు అలాగే మిగిలి ఉన్నాయని తెలిపారు. వైరా నియోజకవర్గంలో గత ఐదు సంవత్సరాల నాడే ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలుగా మారుస్తామని శంకుస్థాపన చేసి శిలాఫలకం లేసి వదిలేసారని, గత పది సంవత్సరాలు కాలంలో ప్రభుత్వం ప్రకటించిన హామీలు నామమాత్రంగా కూడా అమలుకు ప్రభుత్వం ప్రయత్నించ లేదని అన్నారు. వైరా నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, కమ్యూనిస్టులే వైరా సమస్యల పరిష్కారానికి సరైన దిక్సూచి అంటున్నారని అన్నారు. ప్రతి కార్యకర్త ప్రజల వద్దకు వెళ్లి సిపిఐ(ఎం) పార్టీ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై తమ ఓటు వేయాలని అడగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, నాయకులు బొంతు సమత, గుడిమెట్ల రజిత, హరి వెంకటేశ్వరావు, పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, మాడపాటి మల్లికార్జున్, అనుమోలు రామారావు, రాచబంటి బత్తిరన్న, గుడిమెట్ల మోహన్ రావు, గుమ్మా నరసింహారావు, షేక్ జమాల్, మల్లెంపాటి ప్రసాదరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, తోట కృష్ణవేణి, ఓర్సు సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# పుణ్యపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బూత్ సభ్యుల ఎన్నిక..



**ఖమ్మం/ వైరా నవంబర్ 14 (అక్షరంన్యూస్):** నియోజకవర్గంలోని వైరా మండలం పుణ్యపురం గ్రామంలో బూత్ సభ్యుల ఎన్నికలు నిర్వహించారు. బూత్ కమిటీ సభ్యులుగా గద్దె మల్లికార్జున రావు, నాగన్న బోయిన కృష్ణ, వాక దాని రామకృష్ణ, ఆవుల నాగబాబు, కమ్మంపాటి కర్ణాకర్రావు, కమ్మం పాటిసుధాకర్, కమ్మంపార్టీ బాబు, యంగల కృష్ణయ్య, నాగనబోయిన పుల్లయ్య, చిర్రా ముత్తయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం నర్సిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బిడికే రత్నం, మండల నాయకులు మచ్చ బుజ్జి, దాసరి దానెలు, తిరుపతిరావు, వైరా మండల టిడిపి నాయకులు సురేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీలు రాహుల్ గాంధీ, సోనియమ్మ , ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను గ్రామంలో ఉన్నటువంటి కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకదాని శ్రీనివాసరావు, వాకదాని నాగరాజు, రాచర్ల శ్రీనివాసరావు, బోల్ల వెంకటి, వాకదాని రంగయ్య, కల్లురి కొండలరావు గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానికుడే నాయకుడు కావాలి

**- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి పత్తిపాక సురేష్**



స్థానికుడే నాయకుడు కావాలనే బలమైన సంకల్పంతో ఎన్నికలలో పోటీ చేయడం జరుగుతుందని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఎమ్మెల్యే అభ్యర్థి పత్తిపాక సురేష్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో సార్వత్రిక ఎన్నికల ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ 70 ఏళ్ల అహంకార రాజకీయానికి చెక్ పెడుతూ నూతన రాజకీయ నాంది పలికి చరిత్ర సృష్టించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బతుకమ్మ ఘాటు వద్ద చైతన్య దీపాలను ఎగురవేస్తూ వినూత్న ప్రచారం చేపట్టారు. సమాజంలో ప్రధాన పాత్ర పోషించేది డ్రైవర్లేనని, సరియైన గుర్తింపు లేక వారు కనుమరుగవుతున్నారని అన్నారు. మంగళవారం పట్టణంలోని లహరి ఫంక్షన్ హాల్లో డ్రైవర్ అన్నా%ూ% నేను మీకున్నా.. అనే కార్యక్రమం ద్వారా జిల్లాలోని డ్రైవర్లతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ సమాజంలో, సంఘంలో ప్రధాన పాత్ర వహించి, ప్రజలను సుదూర ప్రాంతాలకు సురక్షితంగా చేర్చేది డ్రైవర్లేనని కొనియాడారు. 20 ఎండ్లుగా తాను డ్రైవర్ కష్టాలు చూస్తున్నానని, తెలంగాణ ఉద్యమంలో డ్రైవర్ల పాత్ర కీలకంగా ఉందన్నారు. డ్రైవర్లకు తమ శక్తి తమకు తెలియదని, ప్రభుత్వాన్ని దించలన్న, ఎక్కించాలన్న డ్రైవర్లతోనే సాధ్యమన్నారు. పక్క రాష్ట్రంలో జగనన్న నేస్తం పేరిట డ్రైవర్లకు నెలకు 15 వేల రూపాయలు ఇస్తున్నాడని, ఆటో డ్రైవర్ అమ్ ఆద్మి పార్టీనుంచి సీఎం అయ్యారని గుర్తుచేశారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో కీస్తి కట్టలేని పరిస్తితి నెలకొందని, కిస్తీ కన్న ప్రభుత్వానికి చాలన్లు కడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. లోన్ ఇచ్చిన బ్యాంక్ వారి కంటే, ట్రాఫిక్ పోలీసుల ఇబ్బందులు ఎక్కువ ఉన్నాయని మండిపడ్డారు.

# ప్రజల ఆదరణ చూసి ఓర్వలేకే అసత్యపు ఆరోపణలు

- బీఆర్ఎస్ కుట్రలు ప్రజలు గమనిస్తున్నారు
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయ రమణారావు
- దొంగ డాక్యుమెంట్లు, బ్యాంకు ఖాతాల సృష్టిపై కలెక్టర్కు ఫిర్యాదు



**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 14 అక్షరం న్యూస్:** పెద్దపల్లి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను ఓర్చుకోలేక, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన నా విజయ దిశను జీర్ణించుకోలేక స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మరియు వారి అనుచరులు నా నామినేషన్ త్రిస్కరణకు చేసిన కుట్రలో భాగంగానే నాకు విదేశాలలో నాకు అకౌంట్లు ఉన్నాయని వాటి నుండి భారీగా లావాదేవీలు జరగాయని దొంగ డాక్యుమెంట్లు సృష్టించారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు ఆవేదన వ్యక్తం చేశారు. తన నామినేషన్ తిరస్కరకు శతవిధాల ప్రయత్నించి దొంగ డాక్యుమెంట్లు, దొంగ బ్యాంక్ ఖాతాలు సృష్టించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులపై పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కి మంగళవారం పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, టీపీసీసీ ఉపాధ్యక్షులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ నాకు బీఎండబ్ల్యు కారు ఉందని, నా పేరుతో కొన్ని దొంగ బ్యాంక్ అకౌంట్ సృష్టించి నాకు వాటితో సంబంధాలు ఉన్నాయని దుష్ప్రచారలు చేసి కొన్ని దొంగ డాక్యుమెంట్లు తయారు చేపించి, నా ఫోటో మార్ఫింగ్ చేసి నా నామినేషన్ తిరస్కరణకు గురి కావాలని విశ్వప్రయత్నాలు చేశారు. కానీ చివరికి న్యాయమే గెలిచి నా నామినేషన్ చెల్లుబాటు అయిందని పేర్కొన్నారు. నా నామినేషన్ పత్రాలు సజావుగానే ఉన్నాయని పెద్దపల్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి ధృవీకరించారని తెలిపారు. ఈ దుష్ప్రచారాల వల్ల నా మనసు కలిచివేసింది అని అన్నారు. అసలు నాకు విదేశాలలో బ్యాంక్ ఖాతాలు లేవని, లేని ఖాతాలు ఉన్నాయని దొంగ ఖాతాలు తయారు చేశారని మండిపడ్డారు. నీ దుష్ప్రచారాలు, నీ మాయ మాటలను పెద్దపల్లి ప్రజలు గమ నిస్తున్నారని తెలిపుతూ పెద్దపల్లి ప్రజలు నీ అసత్యపు ఆరోపణలకు చరమగీతం పాడి ఓటు అనే ఆయుధంతో నీకు ఓటమి రుచి చూపిస్తారని స్థానిక ఎమ్మెల్యే దాసరి పై మండిపడ్డారు. బిఆర్ ఎస్ పార్టీ నాయకులు చేసిన ఆరోపణలు అన్ని అసత్యాలు అని వారందరిపై చట్టరీత్య చర్యలు తీసికువాలని జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది అని ఈ సందర్భంగా తెలిపా. ఈ పరిణామాలు చూస్తుంటే స్థానిక ఎమ్మెల్యే కి ఓటమి భయం పట్టుకుంది అని, ఆ భయంతో ఇలాంటి దొంగ ఆరోపణలు చేయడం సమంజసం కాదని, ఇంత పెద్ద అభాండాలు నాపై మోపి నా నామినేషన్ తిరస్కరణ చేయాలని చూసిన వారికి శిక్ష పడాలి అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే బలం.. బలగం



- కందాల ఉపేందర్ రెడ్డికి అండగా నిలవాలి: ఎంపీ నామ నాగేశ్వరరావు
- మిమ్మల్నే నమ్ముకున్నా ..కందాల ఉపేందర్ రెడ్డి
- పాలేరు నియోజకవర్గ బూత్ స్థాయి సమీక్షా సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు, కందాల ఉపేందర్ రెడ్డి



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 14 (అక్షరంన్యూస్):** కార్యకర్తలే పార్టీకి బలం...బలగం.. వారు లేనిదే మేము లేము...రాత్రి%శీ%బవళ్ళు కష్టించి వచ్చే ఎన్నికల్లో పాలేరు నుంచి కందాల ఉపేందర్ రెడ్డి ని మంచి మెజార్టీతో గెలిపించుకోవాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. కూసుమంచి లో మంగళవారం జరిగిన పాలేరు నియోజకవర్గ స్థాయి సమావేశంలో నామ మాట్లాడారు.

కందాల ఉపేందర్ రెడ్డి సంపాదించిన దానిలో కుటుంబానికి, తన పిల్లలకు పెట్టుకున్నట్లు నియోజకవర్గ ప్రజలకు కూడా పెట్టుకున్నారని, ఇది మామూలు విషయం కాదని అన్నారు. ఆయన చేసిన మేలు మర్చిపోకుండా ఎన్నికల్లో ఆయనకు అన్ని విధాలా అండగా నిలవాలన్నారు. ప్రతి బూత్ లో ఆయనకు మంచి మెజార్టీ వచ్చేలా ప్రతి ఒక్కరూ అహర్నిశలు శ్రమించాలన్నారు. ఐదేళ్లు కందాల ప్రజల్ని అంటి పెట్టుకొని, ఏ కష్టమొచ్చినా నేనున్నానంటూ అండగా ఉండి కంటికి రెప్పలా కాపాడుకున్నారని అన్నారు. పార్టీలకతీతంగా సేవ చేశారని పేర్కొన్నారు. మిమ్మల్నే నమ్ముకున్న ఆయనకు చేదోడు వాదోడుగా నిలవాలన్నారు. కొంతమంది మోసం చేసి వెళ్లిపోయారని , అటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. నీతి, నిజాయితీ గల కందాల ఉపేందర్ రెడ్డి కి బాసటగా నిలిచి, భారీ మెజారిటీతో విజయం సమకూర్చాలని నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. కందాల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ తాను పార్టీలకతీతంగా సేవ చేశానని, ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకున్నానని అన్నారు. ప్రజలనే నమ్ముకున్నానని, ఏ అవసరమున్నా, ఏ కష్టమొచ్చినా ఆదుకున్నానని ,ఎన్నికల్లో దండిగా దీవించాలని కందాల అన్నారు. కార్యక్రమంలో స్థానిక, నియోజక వర్గ నేతలు పాల్గొన్నారు. ఏ పొరపాటు చేయొద్దు.. ఉపేందర్ రెడ్డిని గెలిపించి, అసెంబ్లీకి పంపాలి..

పాలేరు నియోజకవర్గ బూత్ స్థాయి కమిటీల సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు, అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డిఎటువంటి పొరపాట్లకు అవకాశం లేకుండా కందాల ఉపేందర్ రెడ్డిని మంచి మెజార్టీతో గెలిపించేందుకు శక్తి యుక్తులు ప్రదర్శించాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బీఆర్ ఎస్ కార్యకర్తలను , నాయకులను కోరారు. కూసుమంచిలో మంగళవారం జరిగిన బూత్ లెవల్ సమీక్షా సమావేశంలో కందాల ఉపేందర్ రెడ్డి తో కలిసి పాల్గొని, ఎంపీ నామ నాగేశ్వరరావు బూత్ స్థాయి నేతలను కార్యోన్ముఖుల్ని చేశారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన బూత్ స్థాయి కమిటీల సమావేశం సాయంత్రం ఆరు గంటల వరకు ఏకధాటిగా కొనసాగడం గమనార్హం. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, పథకాలను బూత్ స్థాయిలో ఇంటింటికి వెళ్లి విస్తృతంగా ప్రచారం చేసి, ప్రజల్ని చైతన్యపర్చాలన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఈ పదేళ్లు పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడం జరిగిందని, దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ అభివృద్ధి జరిగిందని చెప్పారు. ప్రతి ఇంటికి పార్టీలకతీతంగా ఏదో ఒక లబ్ది చేకూరిందని చెప్పారు . కేసీఆర్ కు అండగా ఉండి, ఉపేందర్ రెడ్డి గెలుపునకు కట్టుబడి పని చేయాలని నామ నాగేశ్వరరావు ఉద్బోధించారు. ఉపేందర్ రెడ్డిని మంచి మెజార్టీతో గెలిపించి, అసెంబ్లీకి పంపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని నామ స్పష్టం చేశారు. సమావేశంలో ఆయా బూత్ స్థాయి కమిటీల నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## వానరుల ఆకలి తీర్చిన ఎంపీ వద్దిరాజు..



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 14 (అక్షరంన్యూస్):**

ఆకలితో నకనక లాడుతున్న వానరుల(కోతులు) కు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అరటిపండ్లు అందించారు. ఇల్లందు నుంచి కొత్తగూడెంకు కారులో వెడుతున్న ఎంపీ రవిచం ద్ర రోడ్డుపై ఆకలితో అటూఇటు పరుగులు పెడుతున్న, ఆహారం కోసం ఎదురుచూస్తున్న కోతులకు సరిపోను అరటిపండ్లు వేశారు.

## నెట్ బాల్ జాతీయ జట్టుకు ఆర్జేసి విద్యార్థి ఎంపిక

- అభినందించిన కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 14 (అక్షరంన్యూస్):** భారత దేశం లోని హర్యానా రాష్ట్రంలో త్వరలో జరగనున్న జాతీయ స్థాయి నెట్ బాల్ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర స్థాయి జట్టులో ఖమ్మం ఆర్జేసి కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న జి. వసంత ఎంపికయ్యారు. ఇటీవల తెలంగాణా లోని గజ్వేల్ జిల్లా లో నవంబర్ 3నుండి 5వరకు జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి న ఆమె తదుపరి డిసెంబర్ నెలలో హర్యానా లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్రం నుండి ఎంపికైంది.కాగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన తమ కళాశాల విద్యార్థిని నీ చైర్మన్ గుండాల కృష్ణ మంగళవారం అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో విద్య తో పాటు విద్యార్థులకు ఆసక్తి గల రంగాల్లో వారిని ప్రోత్సహించడం జరుగు తుందన్నారు.దీనిలో భాగంగానే తమ కళాశాల విద్యార్థులు ఇటువంటి విజయాలను ఎన్నో సాధించారని తెలిపారు. సైంటిస్టులు గా,ప్రభుత్వ అధికారులు గా, క్రీడాకారులు గా, కళాకారులుగా వివిధ రంగాల్లో ఉద్యోగులుగా స్థిర పడిన తమ విద్యార్థులు గర్వ కారణం అన్నారు. భవిష్యత్ లో కూడా ఇటువంటి ప్రోత్సాహం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ. లింగయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మీ పతి, ఇంచార్జీ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), నవంబరు 14, అక్షరం న్యూస్:**

ప్రతి వ్యక్తి అనుభవించే బాల్యం భగవంతునిచ్చిన ఓ అమూల్యమైన వరం లాంటిదని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి అన్నారు మంగళవారం సుల్తానాబాద్ పట్టణం లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అభం శుభం తెలియని పసి మనసుల అప్పుడే పరిమళించిన పువ్వులని, అందుకు సూచకంగా ప్రపంచవ్యాప్తంగా బాల దినోత్సవం వేడుకలను నిర్వహిస్తారని తెలిపారు. మనదేశ మొట్టమొదటి ప్రధాని దీర్ఘకాలంగా పనిచేసిన పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజున బాలల దినోత్సవాన్ని జరుపుకుంటారని, ఆయనకు గులాబీలు, పిల్లలంటే అమితమైన ప్రేమని,అందుకే జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజున బాల దినోత్సవాన్ని జరుపుకుంటారని వివరించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విద్యార్థులను ఉత్తేజ పరిచేందుకు ఉపాధ్యాయులు విద్యార్థులుగా అవతారమెత్తి పాఠశాల అసెంబ్లీ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

- మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కార్యదర్శి వరికిల్ల



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), నవంబరు 14,అక్షరం:** సుల్తానాబాద్ మండలంలోని వివిధ గ్రామాలతో పాటు పెద్దపల్లి జిల్లాలో కరెంటు అధికారులు ఎస్సీ కాలనీలపై బలవంతపు వసూలు చేస్తూ మహిళలని చూడకుండా తీవ్ర అసభ్య పదజాలంతో దూషణలకు దిగుతున్నారని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కార్యదర్శి వర్కిల్ల రాజయ్య ఆరోపించారు. మంగళవారం వర్కిల్ల రాజయ్య విలేకరులతో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం తన గ్రామమైన చిన్న బొంకూర్ గ్రామ ఎస్సీ కాలనీకి కరెంట్ అధికారులు రామకృష్ణ ఇతర ఉద్యోగుల తో తన ఇంటి కరెంటు కట్ చేశారని,ఒక్కరోజు సమయం ఇవ్వాలని బ్రతిమాలినా వినకుండా తీవ్ర అసభ్య పదజాలాలతో దూషించారని వాపోయారు. దీపావళి పండుగ నోముల కారణంగా విద్యుత్ బిల్లు కట్టలేకపోయామని తెలిపారు.దురుసుగా ప్రవర్తించిన కరెంటు అధికారి రామకృష్ణ పై వెంటనే చర్యలు తీసుకోవాలని పై ఉన్నతాధికారులతో పాటు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తానని వర్కిల్ల రాజయ్య తెలిపారు.

## విజయ రమణారావుని గెలిపించండి



**తాండ్ర సదానందం ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 14(అక్షరం న్యూస్) :** జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పిలుపునిచ్చారు ఓదెల మండల కేంద్రంలో ఐకెపి సెంటర్ ను సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం జిల్లా నాయకులు మంగళవారం సందర్శించారు ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు ని భారీ మెజారిటీతో గెలిపించాలని సిపిఐ పార్టీ నాయకులకు ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఓదెల మండల కార్యదర్శి కోడం స్వామి చంద్రగిరి ఉదయ్ ఆరేపల్లి మానస్ కుమార్ గట్టయ్య. లింగయ్య .. తదితరులు పాల్గొన్నారు

## మెటీరియల్ రూమ్‌లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

- ప్రశాంత్ జే పాటిల్



**"సిద్దిపేట/ 14 నవంబర్ 2023( అక్షరం న్యూస్ ) :**

తెలంగాణ శాసనసభ సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ సమీకృత కార్యలయాల సముదాయంలో మెటీరియల్ రూంలను పరిశీలించారు. ఈవిఎమ్ మిషన్లలో వాడే బ్యాటరీలు, పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగదారుల సంబంధించి పలు పరికరాలు, అలాగే జిల్లాలో కొత్తగా దాదాపు 28 వేల ఓటరు కార్డులు ప్యాకింగ్ ప్రక్రియ వేగవంతం చేసి ఆయా అభ్యర్థికి ఓటరు కార్డు పోస్ట్ ద్వారా అందివ్వాలని ఆదేశించారు. అధికారులు ఈ ప్రక్రియలో అలసత్వం ప్రదర్శించకుండా ఆయా శాఖల సిబ్బందితో ప్యాకింగ్ ప్రక్రియ మరియు డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియను పూర్తి చెయ్యించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

కలెక్టర్ వెంట ఎలక్షన్ సూపరింటెండెంట్ రామేశ్వర్, కలెక్టరేట్ ఏఓ అబ్దుల్ రహమాన్ తదితరులు ఉన్నారు

# బీఆర్ఎస్‌కు ఓటేసి మదన్‌లాల్‌ను గెలిపించండి..

- 12 వార్డు ఎన్నికల ప్రచారంలో బీఆర్ యస్ నాయకులు..



**ఖమ్మం/ వైరా నవంబర్ 14 (అక్షరంన్యూస్):** ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి అభివృద్ధికి సహకరిం చాలని బీఆర్ యస్ పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం వైరా మున్సిపాలిటీ పరిధిలో 12 వార్డు లో కౌన్సిలర్ వనమా విశ్వేశరావు ఆధ్వర్యంలో వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ గెలుపు కోరుతూ గడప గడపకు ఎన్ని కల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్ళిన బీఆర్ యస్ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసినా అభివృద్ధి, ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కారు గుర్తుకు - ఓటు వేసి మదన్ లాల్ ను గెలిపించాలని కోరేరు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ యస్ పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీత రాములు, ,కౌన్సిలర్ మాదినేని సునీత,డాక్టర్ భూమత క్రిష్ణా మూర్తి,డాక్టర్ కాపా మురళి క్రిష్ణా, మాదినేని రామానారయణ,రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యం బాబు, బోయినపల్లి క్రిష్ణా మూర్తి, మాదినేని ప్రసాద్ మేదరమెట్ల శ్రీనివాస్ రావు, వజినేపల్లి చక్రవర్తి,కట్టా నాగేశ్వరరావు,బోగ్గుల శ్రీనివాస్ రెడ్డి,మిట్టపల్లి కిరణ్,కొల్ల రాంబాబు, మిట్టపల్లి నాగేశ్వరరావు, గంగా ధర్,నూకల వాసు, కొణతాలపల్లి సుబ్బారావు,తోట నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో బాలల దినోత్సవం..






- "నేటి పిల్లలే ... రేపటి దేశ పౌరులు..

ఖమ్మం/ వైరా నవంబర్ 14 (అక్షరంన్యూస్) నెహ్రూ 134వ జయంతిని పురస్కరించుకొని న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో బాలల దినోత్సవం కన్నుల పండుగగా జరుపుకోవడం జరిగింది. కరస్పాండెంట్ డా. పి. భుమేష్ రావు, డైరెక్టర్ కుర్రా సుమన్ మరియు ప్రిన్సిపాల్ షాజీమాథ్యూ మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలను అలంకరించారు.

ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ డా. పి. భుమేష్ రావు, డైరెక్టర్స్ డా. కాపా మురళి కృష్ణ, కుర్రా సుమన్, లగడపాటి ప్రభాకర్ మాట్లాడుతూ అందరం అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చిన అమూల్యమైన వరం. అభం శుభం తెలియని ఆ పసి మనుసులు, పూతోటలో అప్పుడే పరిమళించిన పువ్వులు అందుకే దేశవ్యాప్తంగా నవంబర్ 14న బాలల దినోత్సవం ను జరుపుకుంటాము. దీనికి కారణం మన భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ గారి జన్మ దినోత్సవం. ప్రధానిగా క్షణం తీరిక లేకుండా ఉన్నప్పటికీ బాలలంటే మక్కువతో ప్రతి రోజు వారికోసం కేటాయించుకొని పిల్లలతో సరదాగా గడిపేవాడు. పిల్లలు నెహ్రూ ని ప్రేమగా 'చాచా' అని పిలుచుకొనే వారు. పిల్లలను జాతి సంపదగా బావించి అందరు వారి భవితవ్యానికి కృషి చేయాలని నేటి బాలలను రేపటి దేశ పిల్లర్లుగా తీర్చిదిద్దే భాద్యత మన అందరకు ఉందని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డా" పి. భుమేష్ రావు, డైరెక్టర్ కుర్రా సుమన్, ప్రిన్సిపాల్ షాజీమాథ్యూ, ఎ.ఓ నరసింహారావు, ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు .

# లింగన్నపేటలో బిఆర్ఎస్ పార్టీ ఇంటింటా ప్రచారం



**రాజన్న రిసిల్ల/గంభీరావుపేట/14 నవంబర్ (అక్షరం న్యూస్):** గంభీరావుపేట మండలంల లింగన్నపేట గ్రామంలో ఇంటింటా ప్రచారం చేసిన బీ ఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాన్ కప్ చైర్మన్ కొండూరు రవీందర్రావు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ అభివృద్ధిని చూసి ఓటెయ్యండి మళ్లీ మన కేటీఆర్ ను భారీ మెజార్టీతో గెలిపించి మూడోసారి మళ్లీ కెసిఆర్ ను సీఎం చేద్దామన్నారు ఎందరో వస్తారు ఏదేదో చెప్తారు అలాంటి వారి మాటలు విని మోసపోకండి తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల మేనే పోస్టు ప్రకారం నిరుద్యోగ యువతకు ఇప్పటివరకు లక్ష 20 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు రోజురోజుకు పెరుగుతున్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నెన్నో ప్రవేట్ కంపెనీలతో జాబ్ మేళాలు నిర్వహించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారని ఆయన గుర్తు చేశారు సిరిసిల్ల శాసనసభ కు కేటీఆర్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కు బహుమతిగా ఇవ్వాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగ కరుణ సురేందర్ రెడ్డి ,జెడ్పిటిసి కొమిరిశెట్టి విజయ లక్ష్మణ్.సెస్ డైరెక్టర్ నారాయణ రావు.గ్రామ సర్పంచ్ చైతన్య వెంకట్రావు.ఎంపీటీసీ భేందే రేణుక. కృష్ణమూర్తి.మండల అధ్యక్షులు వెంకటస్వామి గౌడ్ ఉప సర్పంచ్ దుబ్బాసి రాజు.. మార్కెటింగ్ డైరెక్టర్ ఫారన్. నాయకులు లింగన్న గారి దయాకర్ శేఖర్ గౌడ్ రావు రాజారాం తలారి ఆంజనేయులు బిల్లా రాజు గ్రామ శాఖ అధ్యక్షులు వేణుగోపాల్ నరసింమ్మా చారి. గౌడ సంఘ కులస్తులు బీ ఆర్ఎస్ నాయకులు వెంకటేష్ సుమన్ రమేష్ కృష్ణమూర్తి పంతం లక్ష్మణ్ మాజీ సర్పంచ్ నర్మల లత రాజు యువకులు గౌడ సంఘ కులస్తులు నాయకులు పాల్గొన్నారు.

# సీపీఎం పోరాట ఫలితమే పాత బస్టాండ్ కొనసాగింపు...

- పోరాటానికి నాయకత్వం వహించిన నాకు ఓటేయండి..
- సిపిఎం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి యర్రా.శ్రీకాంత్. సీపీఎం హయంలోనే ఖమ్మం సకల అభివృద్ధి.. సీపీఎం నేత మాజీ మున్సిపల్ ఛైర్మెన్ అప్రోజ్.సమీన వెల్లడి...
- ఖమ్మం వన్ టౌన్ ప్రాంతాలలో సీపీఎం అభ్యర్థి విస్తృతంగా ప్రచారం..



**ఖమ్మం /తల్లాడ నవంబర్ 14 (అక్షరంన్యూస్):** సీపీఎం పోరాట ఫలితమే పాత బస్టాండ్ కొనసాగించరని ఆ పోరాటానికి నాయకత్వం వహించిన నాకు ఓటేయండి అన్ని సిపిఎం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ తెలిపారు. సీపీఎం హయంలోనే ఖమ్మం సకల అభివృద్ధి చెందిందని సీపీఎం నేత మాజీ మున్సిపల్ ఛైర్మెన్ అప్రోజ్.సమీన ఆన్నారు.స్థానిక ఖమ్మం వన్ టౌన్లోని గొరిల్లా పార్క్, పాత బస్టాండ్, కస్బా, కామన్ బజార్ ప్రాంతాలలో సీపీఎం వన్ టౌన్ కమిటీ అధ్వర్యంలో విస్తృతంగా షాప్ టు షాప్ తిరుగుతూ విసృతంగా ప్రచారం నిర్వహించడం జరిగింది.సీపీఎం అభ్యర్థి యర్రా.ఈ సందర్భంగా యర్రా.శ్రీకాంత్ మాట్లాడుతూ పాత బస్టాండ్ ఎత్తివేస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని చిరు వ్యాపారస్తులు నష్టపోతారని సీపీఎం నాయకత్వంలో పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి దశలవారీగా %జూశీతీష్ఠుఎ% చేసిన ఫలితంగానే మళ్ళీ కొనసాగించారనీ ఆయన తెలిపారు. ఖమ్మంలో రెండు కార్పొరేట్ శక్తులు ఎన్నికలలో డబ్బుతో గెలవాలని చూస్తున్నారని, వారు ఎప్పుడైన ప్రజా సమస్యలపై పోరాడేరా అన్ని ప్రజలు ఆలోచించి నిత్యం ప్రజల కోసం కార్మికుల కోసం పనిచేస్తున్న నన్ను గెలిపించాలని కోరారు.సీపీఎం హయంలోనే ఖమ్మం సకల అభివృద్ధి చెందిందని సీపీఎం నేత మాజీ మున్సిపల్ ఛైర్మెన్ అప్రోజ్.సమీన ఆన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్,వన్ టౌన్ కార్యదర్శి యమ్.ఏ జబ్బార్, నాయకులు యం.ఏ.ఖయుం, చింతల. రమేష్, టి.ప్రవీణ్, షేక్.బేగం,భాగం.అజిత, నగుల్ మీరా, చిన్న, శ్రీనివాస్, నాగరాజు, నాగేశ్వరరావు, రాంబాబు, జగన్ మోహన్ రావు,సుధాకర్,భాస్కర్ రాజు, కృష్ణారావు, పుల్లారావు, లక్ష్మీనారాయణ, రామారావుతదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ డబ్బులు తీసుకుని పోపు డబ్బాలో దాచుకోండి...





- మీ మనస్సులో ఉన్న హస్తం గుర్తుకు ఓటేయండి.. గెలిచాక పాలేరును అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తా..
- తిరుమలాయపాలెం మండలం ఎన్నికల పర్యటనలో పొంగులేటి..

**ఖమ్మం /తల్లాడ నవంబర్ 14 (అక్షరంన్యూస్) తిరుమలాయపాలెం :** పదేళ్లలో దోచుకుని దాచుకున్న లక్షకోట్లతో మూడోసారి అధికారంలోకి వచ్చేందుకు కేసీఆర్ కుట్రలు చేస్తున్నాడు... రేవంత్ రెడ్డిని ... నన్ను ఓడించేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నాడు... ఇందులో భాగంగానే స్థానిక ఎమ్మెల్యేకు 200 కోట్లు పంపించాడు... అక్కాచెల్లెమ్మలు ఆ డబ్బులు మీవే... వివిధ రూపాల్లో మీ దగ్గర దోచుకున్న డబ్బుల్లోనే కొంత తిరిగి మీకు ఇస్తున్నారు... వాటిని తీసుకుని మీ మనస్సులో ఉన్న హస్తం గుర్తుకు ఓటేయండని పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని తిరుమలాయపాలెం, కొక్కిరేణి, యర్రగడ్డ, గోపాలపురం, తిమ్మక్కపేట, తాళ్ల చెర్వు, దమ్మాయిగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎ ప్రతీ గ్రామంలోనూ పొంగులేటికి పూలతో ఘనస్వాగతం లభించింది. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యనే ఉన్న శీనన్న కావాలా... పదవి ఉండి కూడా ఏమీ చేయలేని వారు కావాలా మీరే నిర్ణయించుకుని ఓటేయాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యంతోనే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. హస్తం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని కోరారు. కొంతమంది నాయకులు తిరుమలాయపాలెం మండలాన్ని దత్తత తీసుకోవాలని కోరుతున్నారని కానీ మీ అందరికీ మాట ఇస్తున్నా ఒక్క తిరుమలాయపాలెమే కాదు పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలను దత్తతగా తీసుకుని అభివృద్ధిలో ఉరుకులు పెట్టిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ యర్రగడ్డ గ్రామ శాఖ అధ్యక్షుడు బెల్లం రాము, మాజీ ఎంపీటీసీ పాలకుర్తి వీరభద్రం, వైఎస్సార్ టీపీ నుంచి నర్సింహారావు, కొత్త బాలాజీ తదితరులు పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల నాగేశ్వరరావు, మద్దినేని బేబి స్వర్ణకుమారి, మద్ది శ్రీనివాస రెడ్డి, మండల అధ్యక్షుడు బెల్లం శ్రీను, ఎంపీపీ మంగీలాల్, రామసహాయం నరేష్ రెడ్డి. పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, తాటికొండ కిరణ్, పోట్ల కిరణ్, ఎంపీటీసీలు అంబేద్కర్, చుంచు వెంకటేశ్వర్లు, సైపుద్దీన్, బత్తుల రవికుమార్, కర్నాటి రాజేంద్ర ప్రసాద్, ముక్కపాటి నాగేశ్వరరావు, పూర్ణచందర్రావు, ఉప సర్పంచ్ శ్రీను, సంద్ర వెంకన్న, సత్తిపాటి నాగేశ్వరరావు, సర్పంచ్ లు రాజు, చుంచు రాములు, ఎంపీటీసీ గోళ్ల లింగయ్య, సీపీఐ మండల బాధ్యులు బత్తుల రాధాకృష్ణ, ఉన్నం రాజశేఖర్ తదితరులు ఉన్నారు.





## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక..



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ వీర్నపల్లి మండల / నవంబర్ 14 (అక్షరం న్యూస్ ):** బంజరు గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు జాలేందర్, ఉప సర్పంచ్ ఎల్లవ్వ తో పాటు 20 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో సోమవారం చేరికయ్యారు. వారికి కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . ప్రజలందరూ అన్ని గమనిస్తున్నారు గెలుపుకు ఇదే నిదర్శనమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ ,ఉపాధ్యక్షులు పని శివరామకృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంగు తిరుపతి, మహిళ అధ్యక్షురాలు మంజుల, జిల్లా ఎస్టీసెల అధ్యక్షులు హరిలాల్, సీనియర్ నాయకులు రాజు, కాంతయ్య, లక్ష్మణ్ ,చంద్రమౌళి, మల్లేశం, నందగిరి శ్రీనివాస్, నారాయణ ,పార్టీ కార్యకర్తలు మహిళ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపద సమయంలో 1098 నెంబర్‌కి ఫోన్ చేయాలి

- చైల్డ్ వెల్ఫేర్ జిల్లా కమిటీ చేర్మెన్ అంజయ్య





**రాజన్న సిరిసిల్ల బ్యూరో/నవంబర్-14(అక్షరం న్యూస్):** ఆపద సమయంలో బాలికలు 1098 ఉచిత నెంబర్ కు ఫోన్ చేయాలని జిల్లా చైల్డ్ వెల్ఫేర్ చైర్మన్ అంజయ్య అన్నారు మంగళ వారం బాలల దినోత్సవం పురస్కరించుకొని మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల కేంద్రం లో పిల్లలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ అంజయ్య మాట్లాడుతూ పిల్లలకు సమస్యలు ఎదురైనప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 1098 కి ఫోన్ చేసి తెలియజేయలన్నారు.. డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారిని స్వర్ణలత మాట్లాడుతూ పిల్లలకు వారికి ఉండే నాలుగు రకాల హక్కులు యినా 1. జీవించే హక్కు 2. రక్షణ పొందే హక్కు 3. భాగస్వామ్యపు హక్కు 4. అభివృద్ధి చెందే హక్కు గురించి వివరించారు . పిల్లల యొక్క హక్కులను భంగం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉంది అని, పిల్లలకి సంబంధించిన చట్టాల గురించి అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో చందుర్తి కేజీబీవీ ఎస్ ఓ కల్పన, మర్రిపల్లి కేజీబీవీ ఎస్ఓ శకుంతల, చైల్డ్ లైన్ సూపర్ వైజార్లు సుజాత, రేణుక, ఉపాధ్యాయునిలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## జోరుగా కొనసాగుతున్న బహుజన సమాజ్ పార్టీ ప్రచారం...



**రాజన్న సిరిసిల్ల జిల్లా /వీర్నపల్లి మండలం /నవంబర్ 14 (అక్షరం న్యూస్):** గర్జనపల్లి గ్రామం తో పాటు పలు గ్రామాల్లో బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి పిట్టల భూమేష్ రోడ్ షో మరియు ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ ఉన్న నాయకునికి ఓటు వేసే కంటే స్థానికంగా ఉండే నాయకుడికి బహుజన్ సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించండి ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో భోజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రశాంత్, జిల్లా అధ్యక్షులు వరదలు స్వామి, కార్యకర్తలు సోషల్ మీడియా కన్వీనర్ రవి ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.